తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ సోమవారం 06-5-2024 పేజీల్-12

## పద్మశ్రీ కిన్నెర మొగిలయ్యకు కేటీఆర్ సాయం

పద్మశ్రీ అవార్డు గ్రహీత, 12 మెట్ల కిన్నెర కళాకారుడు దర్శనం మొగిలయ్యకు సంబంధించిన వీడియో ఒకటి ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆర్థిక సమస్యలతో బాధపడుతోన్న ఈ జానపద కళాకారుడు హైదరాబాద్‌లోని ఓ నిర్మాణ స్థలంలో రోజువారీ కూలీగా పని చేయడం చాలా మందిని కలచి వేసింది పద్మశ్రీ అవార్డు గ్రహీత, 12 మెట్ల కిన్నెర కళాకారుడు దర్శనం మొగిలయ్యకు సంబంధించిన వీడియో ఒకటి ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆర్థిక సమస్యలతో బాధపడుతోన్న ఈ జానపద కళాకారుడు హైదరాబాద్‌లోని ఓ నిర్మాణ స్థలంలో రోజువారీ కూలీగా పని చేయడం చాలా మందిని కలచి వేసింది. తన నెలవారీ గౌరవ వేతనం ఆగిపోయిందని.. అందుకే పొట్టకూటి కోసం ఇలా కూలీపనులకు వెళ్తున్నట్లు మొగిలయ్య దీనంగా చెప్పుకొచ్చారీ వీడియోలో. నెట్టింట వైరల్ గా మారిన ఈ వీడియోపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా స్పందించారు. మొగిలయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తానిచ్చిన మాటను నిలబెట్టుకున్నారు కేటీఆర్. ఆదివారం ఆయన పద్మశ్రీ కిన్నెర మొగిలయ్యను కలిశారు. కళాకారుడి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన ట్విట్టర్ లో షేర్ చేసిన కేటీఆర్.. 'మొగిలయ్యను కలిసి భరోసా కల్పించి నందుకు చాలా సంతోషంగా ఉంది. ఆయన ఒక గొప్ప జానపద కళాకారుడు. తెలంగాణ రాష్ట్రానికే ఆయన గర్వకారణం' అని రాసుకొచ్చారు. ప్రస్తుతం కేటీఆర్ మొగిలయ్యను కలిసిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.



## బిసి ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ ఎత్తులు

### బిసి నినాదంతో ప్రచారహోరు

### కలసి వస్తున్న కులగణన నినాదం

హైదరాబాద్,మే5( :

కాంగ్రెస్ ఎన్నికల దూకుడులో పావులు కదుపుతోంది. పాతకాపులను తిరిగి పార్టీలోకి రప్పించే క్రమంలో ప్రస్తుతం బిఆర్‌ఎస్,బిజెపిల్లో ఉన్న నేతలను తిరిగి కాంగ్రెస్‌లోకి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగాయి. ఇప్పుడు కులగణన డిమాండ్‌తో మరింత పట్టు సాధిస్తోంది. రిజర్వేషన్ల రద్దు, కులగణన కాంగ్రెస్‌కు కలసివచ్చే అంశాలుగా మారాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ ఆకట్టుకుంటోంది. గుజరాత్ పెత్తనం ఏంటనే చర్చను సిఎం రేవంత్ లేవనెత్తడంతో ఇప్పుడు బిజెపికి కొంత మైనస్‌గానే మారిందని చెప్పాలి. లోకల్ బిజెపి లీడర్లు చెప్పిన విషయాలతో బిజెపి నేతలు అమిత్ షా, మోడీలు మాట్లాడి అభాసు పలవుతున్నారు. ఎందుకంటే నాలుగు

మిగతా 2లో..



## కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు

### కాంగ్రెస్, బీజేపీ మోసాలతో గుండెలు మండుతున్నాయి

### కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా?.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం

రాష్ట్రంలో ఎండలు మండుతున్నయ్. కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు వింటుంటే ప్రజల గుండెలు కూడా మండుతున్నయ్. కాంగ్రెసోళ్లు మార్పు.. మార్పు అని చెప్తే ప్రజలు ఆశపడి ఓట్లేసింన్రు. కానీ, కరెంటు కష్టాలు, మంచినీళ్ల కష్టాలు తెచ్చారు. దవాఖాన్లకు పోతే ఇబ్బందులు పడే రోజులు తెచ్చారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా?' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, తప్పి కాంగ్రెస్‌కు ఓటేస్తే వాళ్ల అబద్ధాలకు ఆమోదం తెలిపినట్టవుతుందని, వాళ్ల మోసాలకు సద్దికట్టినట్టే అవుతుందని హెచ్చరించారు. హామీలు అమలు చేయకుండా మోసం చేసినా ప్రజలు తనకే ఓటు వేశారని రేవంత్‌రెడ్డి విర్రవీగుతారని చెప్పారు. ప్రభుత్వాల మెడలు వంచి అడగాలంటే బీఆర్‌ఎస్‌కు ఓటేసి భారీ మెజార్టీతో వినోదన్నను గెలిపించాలని కోరారు. ఆదివారం ఆయన కరీంనగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో రోడ్‌షో నిర్వహించారు. మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి మెదక్ జిల్లా తూప్రాన్, రామాయంపేట, సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో నిర్వహించిన రోడ్‌షోల్లో పాల్గొన్నారు. ఆయా సభల్లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. నాడు

మిగతా 2లో..



## కాంగ్రెస్, బీజేపీల
# మోసపూరిత మాటలు

మొదటిపేజీ తరువాయి..

బీడీ కట్టలపై కాంగ్రెస్ పుర్రె గుర్తు పెడితే, బీజేపీ 12% జీఎస్టీ విధించి పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. బీడీలు చేసే అక్కాచెల్లెళ్లు ఆలోచించాలని, ఆ రెండు పార్టీల మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తే, ఇప్పుడు 11 గంటల కరెంటుతో మళ్లీ కాలిపోయే మోటర్లు చాలయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క మోటరు కూడా కాలిపోలేదని తెలిపారు. తిరగబడుతున్న జనాన్ని చూసి, ఎవరు ఓట్లేసేటట్టు లేరనే భయంతో రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెడుతున్నాడని ధ్వజమెత్తారు. దుక్కిదున్నే సమయంలో ఇవ్వాల్సిన రైతుబంధును కల్లాలకు వడ్లు వచ్చినంక ఇవ్వడమేమిటని ఆగ్రహం వ్యక్తంచేశారు.

అయిదునెలలైనా రైతుబంధు ఇచ్చేందుకు చేతకాని ఈ దద్దమ్మలకు మనం ఓటెయ్యాల్నా? అని ప్రశ్నించారు. వడ్లకు, మక్కలకు ఇస్తానన్న రూ.500 బోనస్ కూడా ఇవ్వని దిక్కుమాలిన సర్కారని ధ్వజమెత్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదాని, అంబానీలను ప్రపంచ కుబేరులుగా చేసిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే పార్టీ, కర్షకులకు అన్యాయం చేసే పార్టీ బీజేపీ అని విమర్శించారు. గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు, జీఎస్టీ పేరిట పప్పు, ఉప్పు, నూనెలు, కూరగాయలు అన్నింటి ధరలు పెంచిన బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని నిలదీశారు. మన వికాసం కోసం వినోదన్నను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వినోదన్న తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనలో కేసీఆర్‌కు కుడి భుజంగా పనిచేశాడని చెప్పారు. కొత్తపల్లి, మనోహరాబాద్ రైలుమార్గం, జాతీయ రహదారులు, కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ తెచ్చిన వినోదన్నను దీవించాలని కోరారు. ప్రశ్నించే గొంతును గెలిపిస్తే బల్లగుద్ది అడిగే హక్కు ఉంటుందని చెప్పారు.

## బిసి ఓట్లే లక్ష్యంగా
# కాంగ్రెస్ ఎత్తులు

మొదటిపేజీ తరువాయి..

నెలలకే అప్పుడే విమర్శలు చేయడం ప్రజల్లో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. మరోవైపు అసెంబ్లీలో విజయం సాధించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రధానంగా బిసిల ఓట్లను దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాంతాల నేతలను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాలు జరుగుతున్నాయి. బిసిలను మచ్చిక చేసుకునే యత్నాల్లో భాగంగా ప్రయత్నాలు జాగ్రత్తగా చేస్తున్నట్లుగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్కొక్కరుగా తిరిగి పార్టీలో చేరుతున్నారు. తెలంగాణలో కూడా మళ్లీ అందరినీ రప్పించి పార్టీని ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేస్తుతున్నారు. మొత్తంగా ఇప్పుడు తాజా పరిణామాలు,, సవాళ్లను పరిశీలిస్తే కాంగ్రెస్ గూటికి ఎందుకు చేరబోతున్నారన్నది స్పష్టంగా తెలుస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలతో భ్రమలు తొలగిపోయిన చాలామంది నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్న అనేకులు తమ అనుచరలుతో కలసి వస్తున్నారు. బిఆర్ఎస్ లేదా బిజెపి పార్టీలో తనకు విలువ లేకుండా పోయిందని గుర్తించిన వారంతా మెల్లగా బయటకువచ్చేందుకు నిర్ణయించుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఐదేళ్ల పాటు ఉంటే ఏదో ఓ నామినేటెడ్ పదవయినా దొరుకుతుందన్న ధీమాలో ఉన్నారు. ఈ క్రమంలో పార్టీతో అమీతుమీకి సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన వెంటనే కాంగ్రెస్‌లో చేరేందుకు అనేకులు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో అనేకమంది నేతలతో నిరంతరంగా రేవంత్ చర్చిస్తున్నారు. ఇమరోవైపు పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్దీ అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ముందుకెళుతున్నాయి. సినిమా, వ్యాపార రంగాలతో పలువురు ముఖ్యులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు.

# తెలుగుతేజంచిన్నారికలశకుగౌరవడాక్టరేట్ప్రధానంమరియుప్రపంచం లోఅతిపిన్నవయస్కురాలైనసమాజసేవకురాలిగాగుర్తింపు

పుట్టగానేపరిమళించింది ఓ చిన్నారిగులాబీ.. వచ్చేటప్పుడుఏమీతీసుకురాము...





















అనేనానుడినిఅలవోకగాపక్కకునెట్టేసింది. ఆనందాలతోపాటుసకలఅవసరాలకుభరోసానిచ్చేకలశఫౌండేషన్నిలోకానికి గిఫ్టాఇచ్చింది. ఇంతకీ ఆ చిన్నారిఎవరు?పుట్టుకతో సాధించిన విజయాల ు ఏమిటి? ప్రస్తుతం తనుసాధించినవిజయాలు, సాధించబోతున్నవిజయాలు ఏ దశలోఉన్నాయోఒకసారిపరికిద్దాం. అదిఆగస్టు 13, 2013... తెలుగునేలనుపులకింపజేస్తూ ఈ లోకంలోఅడుగుపెట్టింది ఆ బంగారుతల్లి. పేరుకలశ... కలశనాయుడు..పసితనమునుండేపరులకష్టాలకుస్పందించడంమొదలుపెట్టిందితనలాంటిపసిపిల్లలు,పనివాళ్ళుగాఉండడంచూసితట్టుకోలేకపోయింది ఆ చిన్నారిగుండె. తనవంతుగా, తనవయసుకుతెలిసినంతగాసాయంప్రారంభించింది. పలకలు, బలపాలు,చాక్లెట్లు,ఆటబొమ్మలు...ఒకటేమిటిఎవరికి ఏ అవసరంఉన్నాఅన్నీఇచ్చేస్తూఉండేది. ఆ చిన్నారిదానగుణానికి, సేవాతత్వానికిమురిసిపోయిన ఆమెతల్లిదండ్రులుఆమెకుకావాల్సినంత స్వేచ్ఛనిచ్చారు. చేయూతనుఅందించారు. దానిఫలితమేకలశఫౌండేషన్సాధించిన ఘనవిజయాలు. వాటిలోమచ్చుకుకొన్ని తెలుసుకుందాం. 'అక్షరకలశం'అనేజ్ఞానజ్యోతిని వెలిగించిఎందరో చిన్నారులజీవితాల్లోవెలుగులు పంచుతుంది. విభిన్నరంగాలలోని విశిష్టసేవలు అందించినమహిళామూర్తులనుగుర్తిస్తూ,వారినిగౌరవిస్తూ' మార్వలెస్ ఉమెన్'పురస్కారాలతోసత్కరిస్తుంది. 'గ్రీన్రన్'పేరిటపర్యావరణపరిరక్షణకైప్రజల్లోలోతైనఅవగాహనకోసంపాటుపడుతుంది. ఇలాఎన్నోసేవాకార్యక్రమాలువిజయవంతంగాకొనసాగిస్తుంది. చిన్నారికలశతనసేవలనుదేశసరిహద్దులుదాటివిస్తరించింది. ఎన్నోదేశాలఅవార్డులు,రివార్డులుతననువరించాయి. అవన్నీఒకఎత్తు,ఇప్పుడుయ- ునైటెడ్నేషన్స్గ్లోబల్పీస్కౌన్సిల్అందించినగౌరవడాక్టరేట్మరోఎతు. సామాజికసేవారంగంలో ఆ చిన్నారిచేసినసేవనుగుర్తించిలండన్పార్లమెంటు భవనంలో..చిన్నారికలశనాయుడు'ప్రపంచవ్యాప్తంగాఅతిచిన్నవయస్కురాలైనసమాజసేవకురాలు'గాఅరుదైనగుర్తింపుసొంతంచేసుకుంది. పలుదేశాలలోచిన్నారికలశఅందించినసేవాకార్యక్రమాలనుగుర్తిస్తూఈపురస్కారంమరియుగౌరవడాక్టరేట్ప్రధానంచేయడంజరిగింది. బ్రిటిష్పార్లమెంట్, గౌరవపార్లమెంటు సభ్యులు,గ్రేట్బ్రిటన్లోని ఇండియన్హైకమీషనర్మరియుఅనేకమందిప్రముఖులనుఉద్దేశించిచిన్నారికలశ రెండునిమిషాలపాటు అద్భుతంగాప్రసంగించడంజరిగింది. అంతేకాదుకలశనాయుడు గురించిలండన్పార్లమెంట్లో రెండునిమిషాలనిడివిగలిగినఆడియో విజువల్స్నేచేయడంజరిగింది. అతిముఖ్యమైనపార్లమెంటు క్వశ్చన్అవర్లోభాగంకావలసివచ్చినందున గ్రేట్బ్రిటన్ప్రధానిశ్రీరిషిసునక్, ఈకార్యక్రమంలో భాగంకాలేకపోయినందుకు విచారంవ్యక్తంచేశారు. అంతేకాకచిన్నారికలశనాయుడు కఠోరశ్రమమరియునిబద్ధతను గుర్తించి, గౌరవించుకోవడంఒకసదవకాశంఅని, ఇంతచిన్నవయ- సులో తనుఅందిస్తున్నసేవలుప్రశంసనీయంఅని, ఈపురస్కారంతనకు మేముఅందించేగౌరవం, విశ్వమానవసేవలో ఈచిన్నారిఅత్యుత్తమశిఖరాలు అందుకోవాలనిఆశిస్తున్నానుఅనిఅన్నారు. చిన్నారి కలశనాయుడినితనతో కలిసిఒకప్రత్యేకహై- టీపంచుకోవలసిందిగా ఆహ్వానంపలుకుతూ, తనఅత్యద్భుతసేవలు మరియుఈవ్యక్తిగత విజయానికిప్రతిగాప్రతిష్టాత్మకమైన లండన్పార్లమెంట్సందర్శించవలసిందిగా వ్యక్తిగతఆహ్వానంఅందించడంజరిగింది.



# వెంకట్రావుపేటలో బిఆర్ఎస్‌కు భారీ షాక్



**తొగుట మే 5 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ లో చేరిన వెంకట్రావు పేట గ్రామ సిద్దిపేట జిల్లా గౌరె కాపరుల సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పాతుకుల వెంకటేశం తో పాటు ముదిరాజ్ సంఘము నాయకులు ఎస్సీ కులానికి చెందిన కొందరు తోగుట.మండల పరిధిలోని వెంకట్రా వు పేట బిఆర్ఎస్.బిజెపి ముదిరాజ్ సంఘము నాయకులకు మస్కూరి కణేష్ ఆంజనేయులు ఓలపు నారాయణ జంగపల్లి ఆంజనేయులు స్వామి టంకరి స్వామి కళ్లెపు రాజు జంగపల్లి స్వామి ఎంగలి కనకయ్య ఇదుగళ్ల మల్లేశం మిద్దె శీను కంకణాల నవనీతం పంది కనకయ్య దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను గుర్తించి మెదక్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడం సంతోషకరమనీ నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధరి లతా నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వామి మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి. నాయకులు రేపాక తిరుపతి భూపాల్ రెడ్డి నిరంజన్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



**తొగుట మే 05 (ప్రజా జ్యోతి).**మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ బిఆర్ఎస్ బీజేపీ 50మంది నాయకులకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాండ్వ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి.సిలివెరీ రాంరెడ్డి. టిపిసిసి ఫిషర్మెన్ కార్యదర్శి రేపాక తిరుపతి. భూపాల్ రెడ్డి.నిరంజన్ రెడ్డి. మండల అధ్యక్షుడు ప్రవీణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీ గెలిపించాలి



**తోగుట మే 05 (ప్రజా జ్యోతి )** మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీల మధు ముదిరాజ్ ను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం 5 గ్యారంటీలు అమలు చేసిందని ఆగస్టు 15లోగా 2 లక్షల రుణమఫీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈనెల 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి. మాజీ సర్పంచ్ చెరుకు విజయ రెడ్డి.చిలువేరి రాంరెడ్డి.ఫిషర్మెంట్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి.నాయకులు భూపాల్ రెడ్డి నిరంజన్ రెడ్డి.వైకుంటం.జీడిపల్లి స్వామి.నాగేష్. మండల అధ్యక్షుడు బెజ్జనమైన ప్రవీణ్.తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ఆకాంక్షల కన్నా దేశ ప్రతిష్ట ముఖ్యం కావాలి

## – రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం

**రాయపోల్ మే 5 ప్రజా జ్యోతి** దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఆకాంక్షల కన్నా దేశం యొక్క ప్రతిష్టను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన పోస్టల్ బ్యాలెట్ లో ఉద్యోగ, ఉపాధ్యయులందరూ దేశ రక్షణకు పాలు పడుతున్న నరేంద్ర మోడీకి మద్దతుగా కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి, ఈ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. నిస్వార్థంగా ఒక బలమైన దేశాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవ ఎనలేనిది అని, ప్రజల రక్షణ నే ధ్యేయంగా రేయింబగాళ్లు కష్టపడే పోలీస్ ఉద్యోగుల సేవలు వెల్లకట్టలేనివి అని తెలిపారు. డబ్బు సంచులతో రాజకీయాలు చేయాలనుకునే వారికీ, మరియు కులం పేరుతో ప్రజాప్రతినిది కావాలె అనుకునేవారికి మీ ఓటు తో బుద్ధి చెప్పాలి. మెదక్ పార్లమెంట్ నుండి పోటీచేస్తున్న అభ్యర్థుల గుణ గణాలు సరిచుసుకొని ఓటు వేయాలని చెప్పారు. రెండున్నర దశబద్దాలుగా ప్రజల సమస్యల సాధననే ధ్యేయంగా కొట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ను భారీ మెజారిటీ తో గెలిపించడంలో మీ వంతు సహకారం అందించాలి అని విజ్ఞప్తి చేశారు.



# మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన
- దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి



**రాయపోల్ మే 05. ప్రజా జ్యోతి** దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి సుమారుగా 500 మంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని, ప్రతి ఒక్క కార్యకర్త మన స్వర్గాలు లేకుండా గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనుక యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి సుంచర్లకోట కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కృష్ణారెడ్డి రాజిరెడ్డి వెంకట్ రెడ్డి చిన్న మాసంపల్లి పెద్ద లక్ష్మారెడ్డి గొల్లపల్లి మహేష్ అందిపూర్ నర్సాగౌడ్ మైనార్టీ సెల్ నాయకులు సాజిద్ యువజన నాయకులు దయాకర్ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టండి



**చేర్యాల ప్రజాజ్యోతి :** ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు ను ప్రజలు ఆదరించి భువనగిరి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి కోరారు. ఆదివారం రోజున చేర్యాల పట్టణంలోని శ్రీ నగర్ కాలనీ, మెండి చింత కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు గ్రామాలలో రైతులు కార్మికులు కర్షకులు ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు . భువనగిరి గడ్డపైన సిపిఎం గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగమును పెంచి పోషించిందని అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు , మరోపక్క ప్రజల బలంతో వస్తున్న సిపిఎం అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అనే అని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజల న్యాయం కోసం పోరాడే ఎర్రజెండా పక్షాన నిలిచి ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్మికులు కర్షకులు కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముగాసే విధంగా బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను ఎత్తివేసేందుకు కుట్ర చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగం రక్షించాలన్న , ప్రజాస్వామ్యంను పరిరక్షించాలన్న కేంద్రంలో బిజెపిని సాగనంపాలని ఆయన అన్నారు . దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తున్నారని అన్నారు . రాముడు పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తూ కులమతాల మధ్య చిచ్చులు పెట్టి , మత విద్వేషాలను రెచ్చగొడుతూ హిందుత్వ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాడే జహంగీర్ గారిని గెలిపించాలని ఆయన కోరారు,ఈ ప్రచార కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ఇప్పకాయల శోభ,బావాండ్లపల్లి రమ, పోలోజు శ్రీహరి,బోయిని మల్లేశం, రాళ్లబండి చందు,మెర్గోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నియామకం

**తొగుట మే 05 (ప్రజా జ్యోతి )** తొగుట మండల ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడిగా బెజ్జనబోయిన ప్రవీణ్ ను నియమిస్తున్నటుగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దుబ్బాక క్యాంప్ కార్యాలయంలో వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో క్రియాశీలకంగా పని చేయాలని,పార్టీలకు యువతనే కీలకమని ఎన్ ఎస్ యూ ఐ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు తనపైన నమ్మకం ఉంచి తనకు అవకాశం కల్పించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ప్రవీణ్ ధన్యవాదములు తెలిపారు.



# గ్యారంటీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైంది

## – జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల ప్రజాజ్యోతి :** సిద్ధిపేట జిల్లా మద్దూరు మండలంలోని లద్నూర్, మర్మాముల , నర్సాయిపల్లి, గాగిల్లాపూర్ ,రేబర్తి , బైరాన్ పల్లి ,మద్దూరు గ్రామంలో భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాల పునాదులపై గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఐదు నెలల గడుస్తున్నా ఆరు గ్యారంటీలను అమలుచేయడంలో విఫలమైందని అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పై పరుషపదజాలం మాట్లాడడంతో 48గంటల పాటు ఎన్నికల ప్రచారం చేయొద్దని ఎలెక్షన్ కమిషన్ ఆదేశాలు జారీచేసింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్ ను పేగులు మెడల వేసుకుంట,గుడ్లు పీకి గొల్లిలు ఆడుకుంటామని అంటే ఎలక్షన్ కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కాంగ్రెస్, బిజెపి కి కొమ్ముకాస్తున్నాయి. అన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం

**చిన్నకోడూర్ ,మే 5 ( ప్రజా జ్యోతి):** టిఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కట్కూరి పరశురాములు ఆధ్వర్యంలో మండల పరిధి రామునిపట్ల, ఇబ్రహీంనగర్ మేడిపల్లి ,మల్లారం గ్రామాలలో టిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నమన్నారు. రాబోయే పార్లమెంట్లో ఎన్నికల్లో తెలంగాణ టిఎంఆర్పిఎస్ సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని పార్లమెంట్ నియోజకవర్గంలోని నివసించే మాదిగలంతా కాసాని గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. మీ అమూల్యమైన కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కట్కూరి గోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జేరిపోతురా పెద్ద లక్ష్మణ్, బచ్చల కిషన్, లక్ష్మణ్, మిట్టపల్లి గణేష్, టిఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు ముత్తయ్య, దశరథ, కుమార్, మండల ప్రధాన కార్యదర్శి రవి,పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో వడదెబ్బతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పిట్ల యాదగిరి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం, క్వింటల్ బియ్యం అందజేశారు. ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన అండగా నిలుస్తానని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చేర్యాల ప్రజాజ్యోతి :** వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో, స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. చేర్యాల మండలం తాడూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006- 07 పదవతరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మహేందర్, మేఘమాల, ధర్మారెడ్డి, నర్సయ్య లను శాలువతో ఘనంగా సన్మానించారు.




# ఏడు రోజులు సంతు తుకారాం మహారాజ్ గాథ పూజా కార్యక్రమం

**సిర్గాపూర్ మే 05(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని చాప్టా.కె గ్రామ శివారులో ఉన్న ఉజాలంపాడ్ గ్రామములో ఉన్న అతి పురాతనమైన స్వయంభు శ్రీ సీమ హనుమాన్ మందిరంలో గాణగాపూర్ పీఠాధిపతి మహారాష్ట్ర శ్రీ సాధ్వి భగీరథి భాయ్ శ్రీ ఆనంద్ మహారాజ్ ఏకాంబ కర్ణాటక శ్రీ గత పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిభక్త పారాయణ్ అవధూత్ మారాజ్ ఆధ్వర్యంలో ఏడు రోజులు సంతు తుకారాం మహారాజ్ గాథ పూజా ముగింపు కార్యక్రమంలో భక్తులు ఆనందంతో ఆడుతూ పాడుతూ భజన కార్యక్రమం చేశారు. శ్రీ సీమ హనుమాన్ మందిర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.



# బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరిక



**అల్లాదుర్గం మే 05 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్, అప్పాజీపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆదివారం బిజెపిలో చేరారు. బిజెపి నాయకులు నరేష్, బేతయ్య ఆధ్వర్యంలో మైనార్టీలు, బిసి వర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు ను జిల్లా బిజెపి నాయకులు బ్రహ్మం కాషాయ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందని, పార్టీ సిద్ధాంతాలు, నచ్చి ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని బిజెపిలో చేరుతున్నారు. కేంద్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని, దేశాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు మోడీ అని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో మౌలానా, అజిత్, అంబదాస్, మొగులయ్య, సాయిలు, శంకర్, శేఖర్, విష్ణు, లక్ష్మి, కుమార్, దుర్గ ప్రసాద్ తదితరులున్నారు,

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను

# భారీ మెజారిటీతో గెలిపించాలి: ఉమ సురేష్ షెట్కార్





**జహీరాబాద్, మే 05( ప్రజా జ్యోతి న్యూస్ )** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం అని, జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ కుమార్ షెట్కార్ ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అని ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ సతీమణి ఉమ సురేష్ షెట్కార్ తెలిపారు. ఆదివారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణంలోని 16 వ వార్డులో ఎంపీ అభ్యర్థి సతీమణి ఉమ షెట్కార్ మాజీ జిల్లా పరిషద్ చైర్మన్ సునీత హన్మంత్ రావు పాటిల్, మల్లికార్జున్ బౌగితో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థి షెట్కార్ ను గెలిపించాలని ఓటర్లతో అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ఉమ షెట్కార్ మాట్లాడుతూ ఎంపీగా షెట్కార్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అని, 2009 సంరంలో జహీరాబాద్ ప్రాంతంలో అన్ని రకాల అభివృద్ధి అయిందని, మే 13 న జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకి ఓటు వేసి సురేష్ షెట్కార్ విజయం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఓటలర్లతో కోరారు. కార్యక్రమంలో మాజీ మెదక్ జిల్లా పరిషద్ చైర్మన్ సునీత హన్మంత్ రావు పాటిల్, సీనియర్ నాయకులు మల్లికార్జున్ బౌగి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌యస్ పార్టీని వీడి బీజేపీ గూటికి చేరిన నాయకులు

**సిర్గాపూర్ మే 05(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామనికి చెందిన జడ్పీటీసీ మల్లగారి రాఘవ్ రెడ్డి బీజేపీలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనతో పాటు కడ్పల్ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, సబ్ మాజీ సర్పంచ్ భూంరెడ్డి, ఉప సర్పంచ్లు, గ్రామ బి.ఆర్.యస్ కార్యకర్తలు 45 మందితో కలిసి అరుణ్ రాజ్ శేరికార్ నేతృత్వంలో బీజేపీలో చేరారు.



# ఘనంగా కాంగ్రెస్ నేత 'ఉమేష్ సింగ్' జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి, మే 5, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆనంద్ బాగ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ ఉమేష్ సింగ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకు న్నారు. పార్టీ నాయకులు, శ్రేయోభిలాషుల ఆనందోత్సాహాల నడుమ ఉప్పరి గూడ లోని తన నివాసం లో ఆయన కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం (మైనారిటీ వింగ్) ఎన్నికల ఇన్ ఛార్జ్ ఎంజీకె నయూమ్ ఖాన్ ,సీనియర్ నాయకులు పూర్ణచందర్ రావు, పోతుల వినోద్ యాదవ్ తదితరులు ఉమేష్ సింగ్ ను కలిసి ఆయనకు హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.

# దేశం అదోగతి పాలు చేసింది కాంగ్రెస్సే

- రేవంత్ జైలుకు వెళ్లడం కాయం - ప్రశ్నించే గొంతుక రఘునందన్ రావు

- మోడీతోనే దేశం సుభిక్షం - కర్ణాటక ఎంపీ మునుస్వామి





ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : దేశం ను 69 ఏళ్ళు పాలించి అదొగతి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని బి ఎస్పీ ఎస్సి మోర్చా తెలంగాణ ఎన్నికల ఇంచార్జి కర్ణాటక ఎంపీ మునుస్వామి ఆరోపించారు. ఆదివారం మాయగార్డెన్ లోజిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దళితుల ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా హాజరైన మునుస్వామి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారత రత్న ఇచ్చిన ఘనత ప్రధాని మోడీదేనన్నారు. కోవిడ్ సమయం లో 140 కోట్ల జనాభా తో పాటు ఇతర దేశాలను ఆదుకున్న మోడీ ని విమర్శించే హక్కు కాంగ్రెస్ కు లేదని పేర్కొన్నారు. కేంద్రం లో 543 స్థానాలలో మత తత్వ పార్టీ అని ఆరోపించే భాజపా ఎస్సి లకు 12, ఎస్టీ లకు 8 స్థానాలు కేటాయించిందన్నారు. దళితులకు 20 స్థానాలు కేటాయించి మమ అనిపించికున్న కాంగ్రెస్ మత తత్వ పార్టీ బీజేపీ అని మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో జైలు కు వెళ్లడం కాయమన్నారు.ముస్లిం, మైనార్టీలు, క్రిస్టియన్ లు తమ సోదరులేనని ఘర్ వాపస్ అయి-ంతున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిన మోడీని మూడవ సారి ప్రధాని చేయడానికి అభ్యర్థి రఘు నందన్ రావు ను గెలిపించాలని కోరారు.సమావేశం లో పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, గడ్డం కాశినాథ్,నర్సిములు, భాష, జగన్, శ్రీనివాస్, స్వామి, కృష్ణ మూర్తి, పాండు, యాదగిరి, శంకరయ్య, శివకుమార్, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మరో మారు వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

- ఈటల రాజేందర్ మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి



మల్కాజిగిరి, మే 5, (ప్రజాజ్యోతి) : భారతదేశాన్ని హిందూ ధర్మాన్ని రక్షిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని మరో మారు కేంద్రం లో వచ్చేది బీజేపీ ప్రభు త్వమేనని మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి నియోజక వర్గంలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ సమీపంలోని జైన్ బాలాజీ కమ్యూనిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీకి పోటీనే లేదన్నారు. దేశం మొత్తం 'ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్' అంటూ నినదిస్తోందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథ కాలన అంద చేస్తున్నప్ప టికీ, ప్రతిపక్షాలు మాత్రం ఏమి ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక నిధులు వెచ్చిస్తుందన్నా రు. ఆ నిధులతోనే పట్టణ ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్యం, పార్కుల నిర్వహణ వంటి పనులు జరుగుతున్నాయని తెలి పారు. కానీ తెలంగాణ రాష్ట్రం లో బీఆర్ ఎస్ ప్రభుత్వం మాత్రం ఆ విషయాలు ప్రజలకు చెప్పకుండా కాళేశ్వరం కుంభకోణాలతో రాష్ట్రా న్ని అప్పుల ఉబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశం కోసం 19 గంటలు పని చేస్తున్నారని, అలాం టి నాయకుడే మరో సారి ప్రధాని కావాలని ఆకాంక్షిం చారు. ప్రధాని నరేంద్ర మోదికి మద్దతుగా, మల్కాజిగిరి ప్రజలందరూ కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీని భారీ మెజా రిటీతో గెలిపించి, ఢిల్లీకి పంపాలని కోరారు. తనను గెలిపిస్తే మల్కాజిగిరిలో ఉన్న రైల్వే గేటు వద్ద ఆర్ యుబీ, ఆర్ ఓబీ సమ స్యలను పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు,మల్కాజిగిరి, వినాయక్ నగర్ కార్పొరే టర్లు శ్రవణ్ కుమార్, క్యానం రాజ్యలక్ష్మి, కంటె స్టెడ్ కార్పొరేటర్ బక్క నాగరాజు,మాజీ కౌన్సి లర్లు గౌలీకర్ ఆనంద్, డాక్టర్ నరసింహగౌడ్, నాయకులు ధన్ రాజ్, జైన్ బాలాజీ కమ్యూనిటి సభ్యులు చలపతిరావు, జాకబ్, గణేశ్, బీటీ శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా

# పని చేయాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలి, మే 5, (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ కలిసి కట్టుగా ఉంటూ, ఈ వారం రోజులు కష్ట పడి పని చేసి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగి డి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం గా పని చేయాలని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమా వేశానికి ముఖ్య అతిథిగా హజరైన ఎమ్మెల్యే మాట్లా డుతూ..రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది ఏళ్ళ హయాం లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పాల నతో దేశానికే ఆదర్శంగా నిలిపారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచా రం చేసి, వారంతా మరో మారు 'కారు' గుర్తుకు ఓటు వేసేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచిం చారు. మాయ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిం దని తెలిపారు. ఇక వారి మాయ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నా రు. ప్రధాని నరేంద్ర మోడీ పాలన పేద ప్రజలకు గుది బండగా మారిందని విమ ర్శించారు.అధిక పన్నులు, ధరల భారం మోపుతూ ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్న బిఆర్ఎస్ ను గెలిపించడానికి ప్రజ లు సన్నద్ధంగా ఉ న్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త ఇంటి ఇంటికి వెళ్లి బిఆర్ ఎస్ కు ఓటు వేసే విధంగా కృషి చేసినట్లయితే, మల్కాజిగిరిలో బీఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజక వర్గం ఎన్నికల ఇన్చార్జి నందికంటి శ్రీధర్,సీనియర్ నేతలు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, రాముయాదవ్, వెంకన్న, గుత్తి చందు, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, బాలకృష్ణ, ఫరీద్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమూర్తిగౌడ్, చంద్రమౌ ళి, సర్వేశ్ యాదవ్, చంద్ర శేఖర్, పేపర్ శ్రీను, సాయి సాగర్, కరీం, పద్మ, తుల సి, గణేష్, హేమంత్ తది తరులు పాల్గొన్నారు

# మా..'మమ్మి'ని..గెలిపించరూ..!

- 'తల్లి' గెలుపు కోసం..'తనయ' ప్రచారం

- కాంగ్రెస్‌గడప గడపకు ప్రచారంలో ఓటర్లకు 'మనీషా రెడ్డి' అభ్యర్థన





మౌలాలి, మే 5, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి ప్రజలకు సేవచేసేందుకు మీ ముందుకు వచ్చిన 'మా మమ్మి.., కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించండి అని ఆమె తనయ పట్నం మనీషా రెడ్డి కోరారు. ఆదివారం మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం లో ఆమె పాల్గొన్నారు. సునీతమ్మ గెలుపు లక్ష్యంగా గడప గడపకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు మనీషా రెడ్డిని శాలువతో సన్మానించి దీవెనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు మాత్రమే అయిందని,గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరగానే అమలు చేస్తు న్నారని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మళ్లీ ఎంపీ ఎలక్షన్ లో కొత్తగా 5 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చాక వాటిని కూడా అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ , బీజేపీ నాయకుల తప్పుడు మాటలు విని ప్రజలు మోసపోవద్దని కోరారు. హస్తం గుర్తుకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయ కులు గడ్డం సత్యనారా యణ, మొహముదా బేగం,మంద భాస్కర్, వెంకటేష్, షకిల్ తది తరులు పాల్గొన్నారు.

# బీజేపీ వైపు మల్కాజిగిరి ప్రజల చూపు



మౌలాలి, మే 5, (ప్రజాజ్యోతి):మల్కాజిగిరి ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బిజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని కోరుతూ మౌలాలి డివిజన్ పరిధిలోని చందా బాగ్, ఈస్ట్ ప్రగతినగర్ లో బీజేపీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధర్మం కోసం.., దేశం కోసం మరో మారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావా లని, ఈ సారి కూడా నరేంద్రమోదీ ప్రధాని కావా లన్నది దేశ ప్రజలందరి ఆకాంక్ష అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీకి మద్దతుగా మల్కాజిగిరి లో బీజేపీ ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించి, ఢిల్లీకి పంపడం మనందరి కర్తవ్యం అన్నా రు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ అధ్య క్షుడు అనిపెద్ది సాయి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగం లింగా రావు, మల్లారెడ్డి, జై శ్రీరాం కిరణ్, పూలపల్లి జగదీష్ యాదవ్, వగ్గు మురళీ, నరసింహ,చారి,మహేష్, బూత్ కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్, సత్యనా రాయణ, అఖిల్, భర ద్వాజ్, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో కసానిని గెలిపిద్దాం

- మహేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే

పరిగి, మే 05: (ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా పరిగి పట్టణంలోని రెండవ వార్డులో కౌన్సిలర్ అర్చన రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సురేందర్, కౌన్సిలర్లు వెంకటేష్, మీర్ తాహెర్ అలీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోదీ గ్యారెంటీ ఈటల ష్యూరిటీ

## – ఆకట్టుకున్న 'మేకల' ఎన్నికల ప్రచారం





**మౌలాలి, మే 5, (ప్రజాజ్యోతి):** 'నరేంద్ర మోదీ' గ్యారెంటీ.., 'ఈటల'..ష్యూరిటీ అంటూ బీజేపీ మౌలాలి సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ చేపట్టిన ఇంటి ఇంటి ఎన్నికల ప్రచారం స్థానిక ప్రజలను విపరీతంగా ఆకట్టుకుంది.ఆదివారం బిజేపి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి 'ఈటల రాజేందర్' ను గెలిపించాలని కోరుతూ బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ మౌలాలి డివి జన్ పరిధిలోని మహాత్మ గాంధీనగర్ లో ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశా రు. కమలం పువ్వు గుర్తు, నరేంద్ర మోదీ ,ఈటెల రాజేందర్ ఫ్లెక్సీ కటౌట్ లను చేతబూని, 'కమలం పువ్వు గుర్తు కు ఓటు...నరేంద్ర మోదీకి.. సపోర్ట్, ఈటల గెలుపు.. మల్కాజిగిరి అభివృద్ధికి మలుపు..అంటూ నినాదాలు చేస్తూ, ఓట్లు అభ్యర్థించారు.ప్రతి ఒక్కరిని కలిసి బీజేపీ ఆధ్వర్యంలో రూపొం దించిన కరపత్రాలను పంచి పెట్టారు. ప్రతి వీధిలో ఇంటింటికి వెళ్లి , గోడలపై బీజేపీ పోస్టర్ లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మల్కాజిగిరి బీజేపీ గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేర న్నారు. ఈటల రాజేందర్ కు లక్షన్నర మెజారిటీతో గెలిపించి, ఎంపీ గా ఆయనను ఢిల్లీకి పంప దం కోసమే ఎన్నికల ప్రచారం చేస్తున్నామని తెలిపారు. మఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు మహేష్ యాదవ్, వేణు, సురేష్,రాజు,మేకల దీప్తి, హేమలత, స్వరూప, ధనరాజ్, గణేష్, ప్రవళిక, అర్చన, హర్షిత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'కారు' గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ నేతల ప్రచారం

## – పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి: మహ్మద్ ఉస్మాన్

## – కాంగ్రెస్ బుద్ధి చెప్పాలి



**మౌలాలి, మే 5 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి,హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ ఉద్యమ నేత , బీఆర్ ఎస్ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ కోరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివా రం ఆయన మౌలాలిలో వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీ లంటూ వారెంటీ లేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ పదేళ్ల క్రితం తెలంగాణలో అర్హులైన ప్రతి పేదకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఫలాలు అందించారన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ అని, బీఆర్ ఎస్ ఎంపీ లు ఉంటేనే పార్లమెంట్ లో తెలంగాణ ప్రజల గళం వినపడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు కారు గుర్తు కు ఓటు వేసి బీఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరశురామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గడపగడపకు ఎన్నికల ప్రచారం



**పరిగి, మే 05: (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ప్రచారం లో భాగంగా పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామంలో మండల అధ్యక్షులు పరశురామ్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గణేశ్, మండల ప్రధాన కార్యదర్శి సవేరా మహమూద్, యు-వజన నాయకుడు సాయి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పొదుగంటి నర్సింలు, కుర్వ రాములు, వివేకరెడ్డి ,అలూరి శ్రీశైలం, బోడ రాంచెంద్ర, రావుల పల్లి రాములు, బోడ ఎల్లప్ప, మాసాని నర్సింలు, మాసాని కృష్ణ, తుంపల్లి నర్సింలు, కొనింటి నర్సింలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయులు

## – ఓటు వేయడం మన హక్కు

## – పిఆర్‌టియుటిఎస్ తాండూరు మండలం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి



**తాండూర్ మే 5 ప్రజా జ్యోతి:–** ఈ నెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును ఎన్నికల కమిషన్ కల్పించడంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నామని పిఆర్టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి చెప్పారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరి వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ఉపాధ్యాయులు జె.విజయ్ కుమార్,ఏ నరేందర్,సి రమేష్ కుమార్, పి రాజేశ్వర్, ఎం రవికుమార్, పిఈటి ఉపాధ్యాయుడు నరేందర్.మున్నూర్ బాల్ రాజ్ లు ఉన్నారు.

# ఈ నెల 10న తాండూర్‌కు ప్రియాంక గాంధీ రాక

## – సమావేశ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**తాండూరు మే 5 ప్రజా జ్యోతి:–** ఈ నెల 10న తాండూరు పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 10న పట్టణంలోని విలియం మూన్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ అన్ని ఏర్పాట్లను తాండూరు ఎమ్మెల్యే బొయ్యని మనోహర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా జరిగే భారీ బహిరంగ సభ ఈ నెల 10న మధ్యాహ్నం 3:30 గంటలకు జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని వెల్లడించారు. దీంతో సమస్య ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో తాండూరు ఎన్నికల ఇంచార్జ్ కొనగాల మహేష్, తాండూర్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంకా నర్సింలు,తదితరులు ఉన్నారు.

# బిజెపి పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్

## – జాతీయ విపత్తు కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్ రెడ్డి



**కోడంగల్ మే 5 ప్రజా జ్యోతి న్యూస్ :** రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం తొలగించదని సోషల్ మీడియాలో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. కోడంగల్ లోని ఆదివారం ఆయన బిజెపి నాయకులు పున్నం చంద్ లాహోటి నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రజలందరూ మరో మారు నరేంద్ర మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. దేశ భవిష్యత్తు నరేంద్ర మోడీ తోనే సాధ్యమవుతుందని నరేంద్ర మోడీ లాంటి నాయకులు ఇతర పార్టీలలో కనుచూపుమేరలో కనిపించడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిన తీరు వలె రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. సోషల్ మీడియాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి ప్రభుత్వం మ-రోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తారని పోస్ట్ పెట్టారన్నారు. ప్రతిపక్షంలో ఉ ండి రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో అధికారులు సరిగా పనిచేయకపోతే చర్యలు తీసుకుం టామన్నారు. కొడంగల్ నియోజ కవర్గం ఎనుకబాటుకు గురైంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలలోనే వ్యతిరేకత వచ్చిందన్నారు. అరుణమ్మ హామీ మోడీ గ్యారెంటీ అని కాంగ్రెస్ ఇచ్చే హామీలకు ఎవరు గ్యారెంటీ అన్నారు. అనుకున్న సమయానికి నరేంద్ర మోడీ దేశానికి కావలసిన పనులు చేస్తున్నారన్నారు. రీజినల్ రింగ్ రోడ్ నరేంద్ర మోడీ తోనే వచ్చిందన్నారు. స్వాతంత్ర అనంతరం భారతదేశాన్ని ఏ ప్రధాని అభివృద్ధి చేయని విధంగా నరేంద్ర మోడీ అభివృద్ధి చేశారన్నారు. ప్రపంచానికే భారతదేశ మార్గదర్శిగా నరేంద్ర మోడీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. డీకే అరుణ గెలుపు ఖాయమన్నారు. రాహుల్ గాంధీ ఓటమి భయంతో తన సొంత నియోజకవర్గంలో కాకుండా ఇతర నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రభారి రాజ వర్ధన్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పున్నం చంద్ లాహోటి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి.కోడంగల్ మున్సిపల్ అధ్యక్షులు గంటి సర్వేశ్ .అసెంబ్లీ కన్వీనర్ కుంద్రు నర్సింలు. కోడంగల్ మండల అధ్యక్షులు కౌటి బందెప్ప. సీనియర్ నాయకులు చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కాసానితో సాధ్యం

- ప్రజాభివృద్ధికి మరో పేరు బీఆర్ఎస్
- చేవెళ్ల పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ జండా ఎగరవేస్తాం
- తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్



**యాలాల్ మే 5 ప్రజా జ్యోతి** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంపై బీఆర్ఎస్ జండా ఎగరేసి ఖాయమని తాండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోరేపల్లి, హాజీపూర్ తో పాటు ఇతర గ్రామాలలో నాయకులతో, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ చేసిన సంక్షేప ఫలాలు నేటికీ ప్రజలు గుర్తించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ వల్ల ప్రజలకు ఏ విధమైన లబ్ది చేకూరలేదన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంత్రి వెంకటయ్య గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కానరాని బిజెపి ప్రచార రథాలు




**కొడంగల్ మే 5 ప్రజా జ్యోతి న్యూస్ :** మహబూబ్నగర్ పార్లమెంట్ కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని లోక్సభ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ఎన్నికల ప్రచారం జోరందుకున్న వేళ భారతీయ జనతా పార్టీ ప్రచార రకాలు మాత్రం కనిపించడం లేదు, అధికార కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, ఆఖరికి బిఎస్పీ ప్రచార రతాలు కూడా ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ప్రచారం కొనసాగిస్తున్నాయి. కానీ భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ప్రచార రకాలు మాత్రం కనబడడం లేదు. కొడంగల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి నియోజకవర్గం కావడంతో భారతీయ జనతా పార్టీ వాళ్ళు ఏమైనా రేవంత్ రెడ్డి తో కాంప్రమైజ్ అయ్యారా అన్న అనుమానం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ అభివృద్ధే కాంగ్రెస్‌కు విజయాన్ని అందిస్తుంది



**యాలాల్ మే 5 ప్రజా జ్యోతి** చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న కాం గ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే వారికి తిరుగులేని విజయానందిస్తాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత ఎమ్మెల్యే ఎలక్షన్లో కాంగ్రెస్ ఏ విధంగా విజయ బావుటా ఎగరవేసిందో అదే తరహాలో ఎంపీ స్థానాల్లో కూడా విజయ బావుటా ఎగరవేయడం ఖాయమన్నారు. గడ్డం రంజిత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయన్నారు. యాలాల మండల వ్యాప్తంగా కాంగ్రెస్ కు తిరుగులేని మెజార్టీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మొహిజ్, గోనెగారి శ్రీనివాస్(చిన్న) , కార్యదర్శి హైమద్ , గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు శేఖర్, వార్ల సులేమాన్,మైను, కరణ్ కోట్ బషీర్, మన్సూర్, మ్యాదరి నవీన్,బొంబాయి ఫయాజ్, జమీల్, మల్గేరి శివకుమార్, చిన్న, లాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొందుర్గ్ మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి యాదయ్య, మనవాళ్ళ పుట్టు పంచ కార్యక్రమానికి

# హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి



**కొత్తూరు మే 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లోని కొందుర్గ్ మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి యాదయ్య,మనవాళ్ళ పుట్టుపంచ కార్యక్రమానికి కొత్తూర్ మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ దామోదర్ రెడ్డి,కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,పర్వతాపూర్ ఎంపీటీసీ మంజుల మల్లేష్ గౌడ్,కొందుర్గ్ రాములు గౌడ్,ఆనంద్ కుమార్,సాకలి కృష్ణయ్య, మల్లేష్ గౌడ్,రామకృష్ణ గౌడ్, ప్రభు దాస్,తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా పండుగ వాతావరణం లోక్ సభ ఎన్నికలు నిర్వహించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా





**వికారాబాద్ ప్రతినిధి మే 05(ప్రజా జ్యోతి):** జిల్లాలో శాంతియుతంగా నిష్పక్షపాతంగా పండుగ వాతావరణం లో లోక్ సభ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రఎన్నికల సంఘం సాదారణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా అన్నారు. ఆదివారము లోక సభ కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులుగా జిల్లాకు నియమించబడిన రాజేంద్ర కుమార్ కటారియా వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి , జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ ,ట్రైని కలెక్టర్ ఉమాహరతి లతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిద్దలూర్ గ్రామం ప్రాథమిక పాఠశాల నందు 122 , 123 పోలింగ్ స్టేషన్ తోపాటు వికారాబాదు జిల్లా సంగం లక్ష్మి బాయి హై స్కూల్ నందు 137 నుండి 140 వరకు ఉన్న పోలింగ్ స్టేషన్ల ను ఈ సందర్భంగా పరిశీలించారు. త్రాగునీరు , ఫ్యాన్స్ , విద్యుత్, టైలెట్స్ కనీస సౌకర్యాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు సమాచార స్లిప్ లు పంపిణిని తో పాటు పోలింగ్ తేదిని తెలపాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలను ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరము మేరినాట్ స్కూల్ నందు లోకసభ ఎన్నికల ఇ వి ఏం ల పంపిణీ, రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూంలోని ఈవీఎంలకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు. సెక్టరియాల్ అధికారుల విదుల పై అరా తీశారు. వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల నందు పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో తో కలసి సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్, సువిధ,సి విజిల్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని సోషల్ మీడియా, తదితర విభాగాలను పరిశీలించారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తదనంతరం కల్లెక్టరెట్ కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్ పి కోటి రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , ట్రిని కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి , జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని , ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని, లోకసభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని సూచించారు. కలెక్టర్ ఎన్నికల విదులు ,పోలింగ్ పర్సనల్స్ ట్రైనింగ్ , ఓటర్ల సమాచారము, జిల్లా కు సంబంధించిన పూర్తి వివరాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. ఈ సమావేశం లో జడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ ,డి పి ఆర్ ఓ చెన్నమ్మ , ఎన్నికల విభాగం సుపరింటెన్డేంట్ శ్రీనివాష్, తహసిల్దారు లక్ష్మి నారాయణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### టెట్ పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన

# రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ వెంటనే తొలగించాలి

- టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ కమిటీ జిల్లా డిమాండ్

**వికారాబాద్ ప్రతినిధి, మే 05(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల పాఠశాల విద్య పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ ను ఆ బాధ్యతలనుండి తొలగించాలని టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి హెచ్ వెంకట్ రత్నం, ఎ రాములు డిమాండ్ చేశారు. గత సెప్టెంబర్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్ పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని రాష్ట్ర కమిటీ పదేపదే ప్రాతినిధ్యాలు చేసిన దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ వ్రాసి రహస్యంగా ఉంచారని అన్నారు. ప్రధానోపాధ్యాయులకు, పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8 న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయులు వృధా చేయించారని పాఠశాల విద్యా కమీషనర్ వైఖరి పై మండిపడ్డారు. గత మూడు సంవత్సరాలుగా కమీషనర్ పనితీరు బాగా లేదని, ఉపాధ్యాయులు, సంఘాలు చివరికి ప్రజా ప్రతినిధులతో సైతం సరిగా వ్యవహరించటం లేదని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్ ను నియమించాలని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గురుకులాల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు వాయిదాల డిఎ ను విడుదల చేయాలని, గత పిఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దేశ భవిష్యత్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

ఈ నెల 11న వికారాబాద్ కు అమిత్ షా రాక

– మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి



**వికారాబాద్, మే 5 ప్రజా జ్యోతి :** దేశం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో మళ్ళీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, బీజేపీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని మాజీ మంత్రి, రాష్ట్ర నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ అధికారం చేపడుతుందని, చేవెళ్ల బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి గెలుపు ఖాయమన్నారు. తక్కువ సమయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. బీఆర్ఎస్ అవినీతికి పాల్పడి, అధికారం కోల్పోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ లో ఎంపీగా ఉండి కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డి అనేక స్కాంలు చేశారని ఆరోపించారు. ప్రజలు ఎవ్వరికీ ఎంపిక చేసుకుంటే న్యాయం జరుగుతుందో నిర్ణయించుకునే సమయం ఆసన్నమైందని, మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వరరెడ్డి అని, గతంలో ఎంపీగా ఉన్నపుడు ఏ ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో 140 కోట్ల మందికి ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ చేసిందని, దీనితో ప్రజలకు ఎంతో ఉపశమనం లభించిందన్నారు. బీజేపీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ తో ముందుకు సాగుతుందని, భారీ మెజారిటీతో బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. ఫేక్ వీడియో చేసిన కాంగ్రెస్ నాయకులపై ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ప్రధాని మోడీ 24/7 ప్రజల కోసం పని చేస్తారని చెప్పారు. భవిష్యత్ కొరకు, పిల్లల కొరకు, 3వ ఆర్థిక శక్తిగా మార్చేందుకు నరేంద్ర మోడీ ప్రధాని కావాలని, దీనికిగాను బీజేపీకి ఓటు వేయాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదీన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వికారాబాద్కు వస్తున్నారని, ఈ సమావేశం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఏపి కళాశాలలోని గ్రౌండ్ లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి, నాయకులు పాండు గౌడ్, శివరాజ్, కెపి రాజ్, శ్రీధర్ రెడ్డి, సతీష్, నరోత్తమ్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, నిరంజన్రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మోదీని ప్రధాని ఏ శక్తులు ఆపలేవు

– బిజెపి నాయకుడు రాజాసింగ్

– తాండూర్ మే 5మోదీని ప్రధాని కాకుండా ఈ శక్తి అడ్డుకోలేదు –రాజాసింగ్



**తాండూర్ మే 5 ప్రజా జ్యోతి :–** భారత ప్రధాని నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని కాకుండా దేశంలో ఏ శక్తి కూడ అడ్డుకోలేదని గోషామాల్ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు రాజాసింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రోజు తాండూర్ పట్టణంలో చేవెళ్ళ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగా తాండూర్ పట్టణంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఇందిరా చౌక్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాజాసింగ్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా మరోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేస్తారని గుర్తు చేశారు. దేశం కోసం అహర్నిశలు కష్టపడుతున్న నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని పేర్కొన్నారు . మోడీ పాలనలో దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు శత్రుదేశాలు ఎంతో ఇబ్బంది పెట్టాయని, కానీ నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక పరిస్థితులు మారాయని, మన దేశం వైపు చూడాలంటేనే పాకిస్తాన్, చైనా వంటి దేశాలు వణికిపోతున్నాయని రాజాసింగ్ గుర్తు చేశారు . నరేంద్ర మోడీ ప్రధాని అయినప్పటి నుండి దేశంలో ఎలాంటి అవినీతి స్కామ్స్ లు లేవని, కాంగ్రెస్ అంటేనే స్కాం లు అని ఎద్దేవా చేశారు. మే 13న జరగనున్న సాదారణ ఎన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు . కాంగ్రెస్ పార్టీ గాని బీఆర్ఎస్ పార్టీ గాని ఓట్లతో రాజకీయం చేయాలని చూస్తున్నాయని వాళ్లందరికీ తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు నేరుగా ఈ ప్రాంతానికి తీసుకురావడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తారన్నారు . రేవంత్ రెడ్డి కొడంగల్ కు మాత్రమే ముఖ్యమంత్రా..? తెలంగాణ రాష్ట్రానికి అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అధిక నిధులను, వికారాబాద్ జిల్లాకు చెందాల్సిన నది జలాలను కోడంగల్ ప్రాంతానికి తరలించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకుడు యు రమేష్ కుమార్, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

# రంజిత్ రెడ్డి ని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

– అందెల కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే05(ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎంపీ రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపు నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వర్ గౌడ్, అందెల కుమార్ యాదవ్ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎంపీ రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపు నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు అందెల కుమార్ యాదవ్.ఈ విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు పథకాలు హామీలు ఓటర్లకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా పనిచేస్తుందని ప్రజల తరఫున ప్రజల కొరకు పాలన చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అందెల కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు విస్తృత సేవలు అందిస్తుందని నిరుద్యోగుల విషయంలో కానీ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్య విషయంలో గాని,ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో గాని చాకచక్యంగా ప్రజల మన్ననలను పొందిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక ఎంపీ సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.బాపు నగర్ లో ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరుస్తూ చేవెళ్ల ప్రాంతం కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.బాపునగర్లో ప్రజల స్పందన చూస్తుంటే రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తాడని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో జాంగిర్ భాయ్, పాష భాయ్, కృష్ణ యాదవ్, శివ, ఇంతియాజ్, రఫిక్, రాజేష్, తన్వీర్, రావత్, సత్యనారాయణ యాదవ్, జయలక్ష్మి,రషీద్ బేగం, లలితమ్మ,వాహెద తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అన్ని వర్గాలకు న్యాయం చేస్తుంది

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

– బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగులాల్ నాయక్




**నందిగామ, మే 05(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం వేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. కొందురు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగులాల్ నాయక్ మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలబడుతోందని అన్నారు. కొన్ని పార్టీలు ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని మరికొన్ని పార్టీ మతం ముసుగులో మారణకాండ సృష్టిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలి అని కోరారు.. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోతే చారిత్రాత్మకతప్పిదం అవుతుందని అందుకే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ వైపు వస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటే తమ ఓటు వృధా అవుతుందని అందుకే నిర్ణయించుకొని కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని దీనికి అన్ని వర్గాలు సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కోరారు. పార్టీలో చేరిన వారు మంగులాల్ నాయక్, గోపాల్, బాబు, రవి, లాలు, రాములు, రాజు, రవి, వెంకటేష్, సతీష్, రతన్, రాములు, చందర్, కిషన్, లక్ష్మణ్, రాము, భాను మంగ్య కుమార్ శంకర్ లక్ష్మణ్ విజయ్ రమేష్ శంకర్ దాస్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని వీరంతా తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరుకున్న వెంకమ్మగూడా బిఆర్ఎస్ నాయకులు

– కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ బియ్యాని రజనీతా వీరేందర్ గౌడ్

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**నందిగామ, మే 05(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుయ్యాని రాజనీతా వీరేందర్ గౌడ్ మరియు బండ కుమార్, గొల్లపల్లి రాజు, బుయ్యని మల్లేష్, జగన్, శ్రావణ్, సతీష్, వెంకటేష్, శ్రీనివాస్, పాండు, శీను, రాజు, నారాయణ, శేషప్ప, సదానందం, శివ, సాయినాథ్, జగ్గు, విశాల్, నవీన్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతి గుర్తుకు ఓటువేసి మంచి మెజారిటీ ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా నర్సింలు యాదవ్, ఎంపీటీసీ కుమార్ స్వామి గౌడ్ మరియుకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి సిపిఎం సంపూర్ణ మద్దతు

– సిపిఎం చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి అల్లి దేవేందర్



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని దాని కోసం కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పాటైన ఇండియా కూటమికి దేశవ్యాప్తంగా సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని సిపిఎం చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి అల్లి దేవేందర్ అన్నారు.అందులో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బందారి ఆగిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా ను సిపిఎం నియోజకవర్గ ఇన్చార్జ్ అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ... ఇండియా కూటమిలో సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తుందని దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద శక్తులను అడ్డుకోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం లో సిపిఎం పార్టీ సభ్యులు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు సిపిఎం పార్టీ అనుబంధ ప్రజా సంఘాలైన కార్మిక రైతు సంఘం విద్యార్థి సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అన్ని ప్రజా సంఘాలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా సిపిఎం పార్టీ కార్యకర్తలు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శంకర్పల్లి మండల కార్యదర్శి మల్లారెడ్డి, మొయినాబాద్ మండల నాయకులు ప్రభుదాస్, సాయిబాబా చేవెళ్ల మండల నాయకులు నరసింహ, షాబాద్ మండల నాయకులు లక్ష్మయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం




**అచ్చంపేట మే 5 ప్రజా జ్యోతి** స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని స్థానిక న్యూ ఎక్సీడ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరంను ఆ పాఠశాల కరస్పాండెంట్ కపిలవాయి చంద్రమోహన్, సీనియర్ కళాకారుడు టి. రఘుపతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 17 సంవత్సరాల కళా అనుభవం కలిగిన స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి వారు అచ్చంపేట పట్టణంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, చిన్నారులు వేసవి సెలవులు వృధా చేయకుండా ఈ శిబిరంలో చేరి కళను నేర్చుకోవాలని, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత వీటి ద్వారా కలుగుతాయన్నారు. చదువుతో పాటు ఇలాంటి కళల్లో ఆరి తేరాలని శిబిరంలో ఎక్కువ మంది పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ. 30 రోజుల పాటు కొనసాగే ఈశిబిరంలో కూచిపూడి నృత్యం, జానపద నృత్యం, పాశ్చాత్య నృత్యాలతో పాటు లలిత సంగీతం, సంగీత వాయిద్యాలలో శిక్షగానిచ్చి శిబిరం చివరి రోజున ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నరేషాచారి, నృత్య గురువు అంజి,కళ్యాణ్, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు చర్చిలలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన బండి రమేష్



**కూకట్ పల్లి, మే 05 (ప్రజా జ్యోతి) :** పలు చర్చిల పాస్టర్ల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం కెపిహెచ్బి కాలనీలోని పలు చర్చిల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లోని ట్రినిటీ లూథరన్ చర్చి, లార్డ్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిల్లో జరిగిన అదివారం ప్రార్థనల్లో రమేష్ పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతను ని గెలిపించాలని కోరారు. సునీత ఓ మహిళగా ఎంతో అనుభవజ్ఞురాలు, నిబద్ధతతో రాజకీయాలు నిర్వహిస్తున్నారని తప్పనిసరిగా ఆమెను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల మైఖేల్, జార్జ్ హెర్బర్ట్ కొడారి ఏసు పాదం ప్రేమ మూర్తి తిమోతి, సునీత హెర్బట్, శేరి సతీష్ రెడ్డి ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాజపుత్, శివ చౌదరి , తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో ఉన్న సమస్యల

# పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుంది

– చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించండి

– శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి, మే 05 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్లో ఉన్న ప్రతి సమస్య పరిష్కారం కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసివణ్ణం సొసైటీలో అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో సీనియర్ నాయకులు భవ్య ఆనంద్ ప్రసాద్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మైనారిటీ సోదరులు, మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం అధికారంలోకి

# వచ్చాక అంబానీ, అదాని ఆస్తులు పెరుగుతున్నాయి

– దేశం రక్షించబడాలంటే మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిందే

– సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం



**బాలానగర్, మే 05 (ప్రజా జ్యోతి)** ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆదివారం బాలానగర్ పారిశ్రామిక వాడలో సిపిఎం పార్టీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. సత్యం, తెలంగాణ ప్రదేశ్ కమిటీ నాయకులు భూపతి రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జీ ఐలాపురం రాజశేఖర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కీలుకాని లక్ష్మణ్, ప్రగతి నగర్ కార్పొరేటర్ వెంకటరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక, సామాజిక, అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని, నిరుద్యోగం, నిత్యవసర వస్తువుల ధరలు పూర్తిగా ఆకాశాన్నంటేలా దేశ ప్రజలకు మంట పుట్టిస్తున్న బీజేపీ ప్రభుత్వ మని ఆవేదన వ్యక్తంచేశారు. సిస్స్ బ్యాంకుల్లో దాచిన ఉన్న నల్లధనాన్ని దేశంలోని ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షలు ఇస్తానని, జన్ ధన్ ఖాతాలోకి వేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ సొమ్మును సహజ వనరులను పూర్తిగా దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో అంబానీ, ఆదాని ఆస్తులను పెంచేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిరుద్యోగం, ప్రైవేటీకరణతో మాత్రం దేశంలో పెరిగిపోయాయన్నారు. దేశం రక్షించబడాలంటే మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిందే నని న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, కృష్ణా నాయక్, చంద్రశేఖర్, కరుణ, వెంకట నరసయ్య, బాలు, దేవదానం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని గెలుపు కోసం పుట్టిన రోజున ప్రచారంలోనే సబితమ్మ

– స్వగ్రామం కౌకుంట్ల ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

– బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని

డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, యువనేత కౌశిక్ రెడ్డితో కలిసి కౌకుంట్లలో ముమ్మరంగా ప్రచారం

– కారుకు జై కొట్టిన కౌకుంట్ల సబితమ్మ వెంటే నడుస్తాం అన్న ప్రజలు




**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ అధినేత ఖారారు చేసిన పార్టీ అభ్యర్థి కాసాని గెలుపే లక్ష్యంగా మండే ఎండలను లెక్కచేయకుండా పార్లమెంట్ పరిధిలో సుడిగాలి పర్యటనలు చేస్తూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు.కౌకుంట్లలో ఆదివారం టిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలిపించాలని కౌకుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం సభలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం అయ్యాయని విమర్శించారు.ఇప్పటికే గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం కాగా,పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమం పట్టక, తెలంగాణకు నయా పైసా సహాయం చేయకపోగా,విభజన హామీలు అమలు చేయక,దేశమంతా విద్యాలయాలు ఇచ్చి రాష్టానికి ఒక్కటీ ఇవ్వలేదని,వరదలు వస్తే కూడా పైసా ఇవ్వలేదని,మళ్ళీ బీజేపీ కూడా గ్యారంటీలు అంటూ ప్రజలకు మోసం చేయాటానికి ముందుకు వస్తున్నారని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నుండి పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు గతంలో కేసీఆర్ బీఆర్ఎస్ తరుపున నిలబెడితే ఎంపీలుగా గెలిపించారని,మళ్ళీ మూడోసారి బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఇద్దరు ఎంపీలు కౌకుంట్ల గ్రామానికి ఎలాంటి నిధులు ఇవ్వలేదని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9 న రైతు బంధు 15 వేలు,రెండు లక్షల రుణమాఫీ,4 వేల పెన్షన్లు, మహిళలకు ఆర్థిక సహాయం,యువతకు నిరుద్యోగ భృతి లాంటి వాగ్దానాలు ఇచ్చి అమలు చేయలేదన్నారు.ఇపుడు మళ్ళీ దేవుళ్ళ మీద ఓట్లు వేస్తున్నారని వీటిని ప్రజలు నమ్మటం లేదన్నారు.తెలంగాణ వాణి పార్లమెంట్ లో వినిపించాలంటే బీఆర్ఎస్ ను గెలిపించాలన్నారు. కేసీఆర్ సభలకు విశేష స్పందన వస్తుంటే పాలక పక్షాలు గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు.5 నెలల్లో రేవంత్ పరిపాలన చూసి కేసీఆర్ ను ఎందుకు వదులుకున్నాం అని నేడు ప్రజలు బాధపడు తున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రెప్పపాటు కరెంట్ పోకుండే...ఇపుడు తరుచూ పోతుందన్నారు. 96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకుని సత్తా చాటాలన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హొదా కోసం పార్లమెంట్ లో గట్టిగా పోరాటం చేస్తారన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదేళ్లు ఏమి చేయలేదని,మోడీని చూసి ఓట్లు వేయమని బీజేపీ అభ్యర్థి అభ్యర్థిస్తున్నారని పేర్కొన్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అని,ఒక్క విద్యాలయం ఇవ్వలేదని,పాలమూరు రంగారెడ్డికి జాతీయ హొదా ఇవ్వలేదని విమర్శించారు. కళ్యాణాలక్ష్మి లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.కేసీఆర్ కష్టాల్లో ఉన్న రైతుల వద్దకు వెళ్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నారని,ప్రజల పట్ల,రైతుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం అన్నారు.ఈ నెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

– కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**కీసర మే 05(ప్రజా జ్యోతి):**కీసరమండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కని నర్సింగ్ రావ్ ఏర్పాట్లు చేసిన చలివేంద్రం కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించడం జరిగింది. రిబ్బన్ కత్తిరించి గ్లాసు నీళ్లు స్వయంగా తాగి చలివేంద్రం కేంద్రాలను ఏర్పాట్లు చేయడం నిజంగా అభినందనీయమని ప్రశంశించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బక్కని నర్సింగరావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, చిర్యాల గ్రామశాఖ అధ్యక్షుడు బండారు మధు యాదవ్, మండల సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఏలూరి శ్రీనివాస్, అభిలాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్త, వనందాస్ లక్ష్మీనారాయణ, రాయల శ్రవణ్ గుప్తా, బత్తుల వేణుగోపాల్, మంకీ రాజు, బర్లపాటి అరవింద్, కొండల్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, సుమన్ రెడ్డి, బర్లపాటి జయరాం, సంతోష్ గౌడ్, లోకేష్ రెడ్డి, చిందం మహేష్, శశి రెడ్డి, ధర్మేందర్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ఏలూరు రాజు, శివలింగాల గౌరి శంకర్, బండారు భాస్కర్ యాదవ్, మల్లారపు మురళి, గ్రామ యువ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి

– ఇండియా కూటమిని గెలిపించండి

– సిపిఐ (ఎం – ఎల్) న్యూడెమోక్రసీ చేవెళ్ల ఇంచార్జ్ మహేందర్



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలల్లో ఫాస్టిస్ బిజెపిని ఓడించాలని సిపిఐ (ఎం – ఎల్ ) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ (ఎం – ఎల్ ) న్యూడెమోక్రసీ చేవెళ్ల ఇంచార్జ్ మహేందర్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. బిజెపి గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జీఎస్టి పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ బడా పెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని, ప్రభుత్వ సెక్టార్ కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, ప్రైవేటీకరణలో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని అన్నారు. పార్లమెంట్ లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని స్వాతంత్ర సమరయోధులకు, ఇతర వ్యక్తులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగము అధిక ధరలు పెరిగిపోయాయని రైతు కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి సంక్షోభంలోకి నెట్టివేశారని అందుకు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసి నాయకులు కొజెంక్కి జైపాల్, శ్రీకాంత్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపిని గద్దించాలి

– సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

– మరోమారు బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని తొలగిస్తుంది

– పదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు

– మండలలో సిపిఎం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

– పార్లమెంట్ ఎన్నికల్లో జహంగీర్‌ను భారి మెజారిటీతో గెలిపించాలి




**యాచారం, మే 5 (ప్రజాజ్యోతి):** బిజెపి అధికారం కోసం వ్యవస్థలను జేబు సంస్థగా మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల నుంచి పతనం తప్పదని సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మండల పరిధిలో ప్రచార పర్యటనలో భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపును కోరుతూ సిపిఎం పార్టీ శ్రేణులుఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా మాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బివి రాఘవులు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ప్రజల జీవన విధానం అష్టవ్యష్టమవుతుందని ప్రతి వస్తువు ధరను పెంచి సామాన్య ప్రజలపై పెను భారం మోపిందని ఈ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం దేశాన్ని విచ్చిన్నం చేసే కుట్ర పన్నుతుందని మరో మారు బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చివేసే, తొలగించే పరిస్థితులు దాపురించాయని మండిపడ్డారు. ఎర్ర జెండా పోరాటాల ద్వారానే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించిందని బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేదవాళ్లు కష్టం చేసుకుని బతుకుతున్న పథకాన్ని తొలగించాలన్న ఆలోచన రావడం దుర్మార్గమన్నారు. ఈ బీజేపీ ప్రభుత్వం పేదలపై, రైతన్నల పై ఏమాత్రం కూడా కనికరం లేకుండా చూస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం బిజెపి ప్రభుత్వమేనని బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలని ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ మణిపూర్ ఘంటనలు ఇందుకు నిదర్శనమని ఉత్తరప్రదేశ్లో హత్రాస్ ఘటన, రాజస్థాన్లో 9వ తరగతి చదువుతున్న బాలుడి ఘటన, మణిపూర్లో జరుగుతున్న అల్లర్లే జాలి లేని బిజెపి ప్రభుత్వానికి అద్దం పడతాయన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టి మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్న బిజెపి ప్రభుత్వం పదేళ్లలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కామ్రేడ్ జహంగీర్ ప్రజా సమస్యల ప్రస్థానంలో పేదవాళ్ల హక్కులు సాధించడంలో జహంగీర్ ముందున్నారని ప్రజలంతా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జాతీయ నాయకులు కామ్రేడ్ సాయిబాబా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ భూపాల్, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పగడాల యాదయ్య, మండల కార్యదర్శి కామ్రేడ్ ఆలంపల్లి నరసింహ, మండల నాయకులు అలంపల్లి జంగయ్య , చందు నాయక్ , తావు నాయక్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల ఊసే ఎత్తకుండా ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్

- జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి
- కాంగ్రెస్ ను నమ్మితే ప్రజలకు కష్ట కాలం దాపురించింది
- క్యామ మల్లేష్ ను గెలిపించాలని బిఆర్ఎస్ శ్రేణులు ప్రచారం



**ఇబ్రహీంపట్నం, మే 05 (ప్రజాజ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే ప్రజలకు కరువుతో పాటు కష్టకాలం దాపురించిందని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ మద్దతుగా తులేకలాన్, ఎలిమినేడులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. సమర్థ కెసిఆర్ పాలనలో గత 10 ఏళ్ళు ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని నేడు కాంగ్రెస్ పాలనలో పగలంతా అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసిన ఘనత కేసిఆర్ దే అని కానీ నేడు పంటలు ఎండిపోయి రైతాంగం అల్లాడిపోతున్న పాలకులకు మాత్రం రైతాంగాన్ని ఆదుకోవాలన్నా ఆలోచన రావడం లేదన్నారు. మహిళలకు నేలకు 2500, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు 45 నిరుద్యోగ భృతి వృద్ధులకు 4000, ఇలా అనేక పథకాలను ప్రచారం చేసిన కాంగ్రెస్ నేడు పథకాల ఊసే ఎత్తకుండా తెలంగాణ ప్రజల్ని మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ మోసానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని ప్రజల్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలుకల బుగ్గ రాములు, ఎంపీపీ క్రుపేశ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాపరెడ్డి, ఏసిఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ నాగమణి, మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ, గుజ్జ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరికలు



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అంద చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రోజు రోజుకు బిజెపిలో చేరికలు పెరుగుతున్నాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామానికి చెందిన పుష్పలత, విశ్వశాంతి, కొండల్ రెడ్డి తో పాటు పలువురు విక్రమ్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నాయకుడు నందా రెడ్డి, మాజీ జెడ్పిటిసి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పటిష్ట వంతమైన పాలనతో ప్రజలకు సుస్థిర పాలన అందిస్తున్నది అన్నారు. అదేవిధంగా ప్రజలకు అవసరమగు సంక్షేమ పథకాలను నిర్విరామంగా అందజేస్తున్న ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రజారంజక పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బిజెపిలో చేరడం శుభ పరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ మల్లికార్జున్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

- విజేతలకు షీల్డ్ తో పాటు నగదు బహుమతి అందజేసిన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

**కొత్తూరు మే 05 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు యువత క్రీడల పట్ల మక్కువ చూపాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో మూడు రోజుల పాటు కొనసాగిన గూడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. విజేత గా నిలిచిన గూడూరు జట్టుకు 10 వేల నగదు తోపాటు ఫీల్డ్, రెండవ బహుమతి మక్తగూడ జట్టుకు ఐదువేల నగదు తో పాటు షీల్డ్ లను అందజేశారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసి కొల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడల వల్ల ఐకమత్యంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పద్మా రావుతాజా మాజీ సర్పంచులు బ్యాగరీ సత్తయ్య, అంబటి ప్రభాకర్, కాట్న రాజు, రవి నాయక్, ఉపసర్పంచ్లు దయానంద్ గుప్తా, దశరత్ నాయక్, నరసింహారెడ్డి, దయ్యాల మల్లేష్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, జయేందర్ రెడ్డి, సిద్దు గౌడ్, శంకర్ నాయక్, రవి నాయక్, దయానంద్ రెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీరాములు రాములు గౌడ్, బోకుల రాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# కాసానిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం

- చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి రాంబాబు
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజలు మోసపోవద్దు
- మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్









**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించి కెసిఆర్ కు కానుకగా ఇద్దామని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ రాంబాబు అన్నారు. ఆదివారం కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఆలూరు వెంకన్న గూడ మల్లారెడ్డి గూడ ఎర్రోని కొట్టాల గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆలూరు వెంకన్నగూడ గ్రామాలలో మాజీ ఉపసర్పంచ్ కసిరే వెంకటేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అసెంబ్లీ ఇన్చార్జి రాంబాబు, మాజీ కనీస వేతనాల చైర్మన్ నారాయణ, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి కారు గుర్తుకే ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలన్నారు. అనంతరం భారతరత్న బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఇద్దరూ బిఆర్ఎస్ పార్టీకి మోసం చేశారన్నారు. కేసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఎద్దేవ చేశారు. ప్రజలు అంత గమనిస్తున్నారని తెలిపారు బిజెపి మతాన్ని పెట్టుకునే ఓటు అడగడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. బిజెపి కేంద్రం నుండి ఎన్ని నిధులు తీసుకొచ్చారో తెలంగాణకు బిజెపి ఏమేమి అభివృద్ధి పనులు చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి జిల్లాకు జడ్పీ చైర్పర్సన్ గా సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి, నరహరి రెడ్డి, మల్ రెడ్డి, లావణ్య శంకర్, అంజన్ గౌడ్, భాను తేజ, జంగారెడ్డి, వెంకటయ్య, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, ముక్కరం రాజు, ఏఎంసి మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, బుర్ల మహేష్, మద్దెల చింటు, దండు సత్యం, శివకుమార్, నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్, ఊరడి రాంప్రసాద్, మహేందర్, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, విజయ్, మహేష్, కుమార్, రాజు, దేవయ్య, గడ్డ మీది శేఖర్, జనార్ధన్, ప్రశాంత్, రమేష్, మల్లేష్, ఎల్లేష్, నవీన్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం
- మల్లికార్జున స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వార్షికోత్సవం కళ్యాణ వేడుకలు పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రైతులు పచ్చని పంటలతో సకాలంలో వర్షాలు పడాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామస్తులంతా ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి కార్యదర్శి పెంటయ్య గౌడ్, ఎంపిటిసి గుండాల రాములు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మల్గారి మల్ రెడ్డి, రాఘవేందర్, గ్రామ ప్రజలు

# రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కాయం

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్
- ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- ఇంటింటి ప్రచారంలో 5 వ వార్డు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్
- ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం..
- కొత్త భాస్కర్ గౌడ్





**దమ్మాయిగూడ మే 05(ప్రజా జ్యోతి):** ఇంటింటి ప్రచారంలో కారు జోరు కొనసాగుతుంది. రాష్ట్ర ప్రజలు సైతం కెసిఆర్ ను కోరుకుంటున్నారని స్థానిక నాయకుడు కొత్త భాస్కర్ గౌడ్ అన్నారు. వి ఆర్ ఆర్ కాలనీ, పోచమ్మ కాలనీ, లక్ష్మీ నగర్, ఎస్వీ ఎంక్లేవ్ కాలనీ లో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఏం పి అభ్యర్ రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలనీ ఓటర్లను కోరారు. బిజెపి, కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉచిత బస్సు తప్ప, అది కూడ కొట్లాటలకు నాది పలికింది. మరి ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రం కాంగ్రెస్ అధికారంలో కీ వచ్చిన వెంటనే కరువు తండావిస్తుండన్నారు. దీనితో రాష్ట్ర ప్రజలు, రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాల్సిన భాద్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, నాను నాయక్ , షాదుల్, మడ్డి పాండు గౌడ్ , రాజు ముదిరాజ్, నందు గౌడ్, లక్ష్మీనారాయణ , శ్రీరామ్, జే ఆర్ గణేష్ , నర్సింగ్, వంశీ, కాలనీ అధ్యక్షులు కాలనీవాసులు మహిళలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- వంశీచంద్ రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం
- తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్

**కొత్తూరు మే 05 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఎస్ బి పల్లి గ్రామంలో ఉధృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని మహబూబ్ నగర్ పార్లమెంట్ ను అభివృద్ధి కి సహకరించుకుందామని అన్నారు.దేశం మొత్తం రాహుల్ గాంధీ వైపు ముగ్గు చూపుతుందని ఆయన తెలిపారు. ప్రజలు మరోసారి మోసపోకుండా దేశ అభివృద్ధి మన భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి వంశీచంద్ రెడ్డి నీ గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటయ్య,మాజీ కో ఆప్షన్ మెంబర్ సురేష్ గౌడ్, సీనియర్ నాయకుడు మన్నే దేవేందర్,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి మే05/ తలకొండపల్లి):**తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ పెంటయ్య గౌడ్ శనివారం సాయంత్రం మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని గ్రామ టిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిఎల్ శ్రీనివాస యాదవ్ పెంటయ్య గౌడ్ దాహన సంస్కారానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన నా సహాయ సహకారాలు మండల ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ జంగయ్య, రాజు, కిరణ్, రవి, రాజు, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

- రంజిత్ రెడ్డికి మద్దతుగా కందవాడ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం అని రంజిత్ రెడ్డి కి మద్దతుగా ప్రచారంలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు కదం తొక్కారు. ఆదివారం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో సోలి పురం బలవంత్ రెడ్డి,మల్గారి జనార్దన్ రెడ్డి కందవాడ సర్పంచ్ అరుంధతి సాయి రెడ్డి,సున్నపు వసంతం,చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి,జడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి, షేరిపెంటారెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మి మల్లారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనునిత్యం చేవెళ్ల అభివృద్ధి కోసం చేవెళ్ల ప్రజల బాగోగుల కోసం పనిచేసే గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధి రంజిత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగై పోతుందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. మోడీ పాలనలో తెలంగాణకు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. చేవెళ్లలో గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య గౌడ్, పడాల రాములు, జాంగిర్, జనార్ధన్, గంగి యాదయ్య, పడాల ప్రభాకర్, సంజీవ, పెంటయ్య, కన్న, నర్సింలు, షాహిద్, నవీన్, తాళ్ల సాయి, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

- సబితమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమె సొంత గ్రామం కౌకుంట్ల డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి యువ నాయకుడు కౌశిక్ రెడ్డిల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి కౌశిక్ రెడ్డిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇంద్రారెడ్డి సమాధి వద్ద పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు. గ్రామస్తులు కూడా సబితమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలూరులో బిజెపి కార్యాలయాన్ని

# ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

- బిజెపిలో చేరిన మైనార్టీ యువకులు ఎండి.వాహిద్, ఎండి. ఇర్ఫాన్.



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో ఆదివారం రాత్రి బిజెపి గ్రామ కార్యాలయాన్ని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. రత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో కూడా బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ఆయన సమక్షంలో మైనార్టీ యువకులు ఎండి. వహీద్, ఎండి .ఇర్ఫాన్ బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి కృష్ణ, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిజెపి గ్రామ నాయకులు తీగ మల్లారెడ్డి, సుదర్శన్, ఆంజనేయులు గౌడ్ ,శేఖర్ గౌడ్, సారా వెంకటేష్, కృష్ణ భాస్కర్ శీను వెంకటేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతంలో పర్యాటకాభివృద్ధికి కృషి

- మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి దామోదర్



**అందోల్, మే05 (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య మంత్రి దామోదర సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతంలో పర్యాటకాభివృద్ధికి అవకాశం ఉందని ఆ దిశగా తన కృషి ఉంటుందని వెల్లడించారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సురేష్ షేట్కార్ గారికి మద్దతుగా అందోల్ నియోజకవర్గంలోని మునిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి దామోదర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని చాటేలా కార్యకర్తలు సిద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ కు సమీపంలో ఉన్న సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతంలో రిసార్ట్ ల ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా ఉందన్నారు. తాను ఉపముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మునిపల్లిలో మహిళా రెసిడెన్షియల్ కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలను రూపొందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. అందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు భారీ మెజారిటీ లభించేలా కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలను కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్, మాజీ జెడ్పిటిసిలు రామ్ రెడ్డి, అసద్ పటేల్, శ్రీశైలం స్వామి, మండల ఎంపీటీసీలు విజయ సుధాకర్ రెడ్డి, శివలీల మల్లన్న, రాధాబాయి బాలకృష్ణ జోషి, బి. పాండు, మాజీ సర్పంచులు అంజిరెడ్డి, మజీద్, బి. ప్రభాకర్, శివానంద్, సంగమేశ్వర్, ఎన్. వీరన్న, పి. వీరన్న, వెంకట్రాములు, నారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. రాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్లలో కొండ గెలుపును ఎవరు ఆపలేరు

- చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి
- కొండ గెలుపు కోసం బిజెపి నాయకుల ప్రచారం



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ను ఎవరు ఆపలేరని చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి అన్నారు.ఆదివారం కొండ గెలుపు కోసం చేవెళ్ల మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి ఆధ్వర్యంలో అంతారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... చేవెళ్లలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజలంతా మరోసారి మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మరో మారు ప్రధానిగా మోడీ గెలుపు ఖాయమన్నారు. మోడీ హయంలో దేశం అభివృద్ధిలో పురోగతి సాధించింది అన్నారు. దేశ రక్షణ బిజెపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. మరోసారి దేశంలో మోడీని గెలిపిస్తే ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెడతారని అన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజలకు సుపరిచితులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల ప్రాంతం లో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని గుర్తు చేశారు. కొండను గెలిపించి మోడీకి గిఫ్టుగా ఇద్దామన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. దేశానికి ప్రధాని కావాలని రాహుల్ కల కలగానే మిగిలిపోతుంది అన్నారు. దేశ సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యమని ప్రజలంతా ఆలోచించి చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, అల్లాడా శ్రీనివాస్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్, మైపాల్ రెడ్డి, ప్రకాష్, జై సింహారెడ్డి, నర్సింలు, గ్రామ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు

- మల్కాపూర్ గ్రామ యువకులు,గుండాల గ్రామం నుంచి వందమంది కార్యకర్తల చేరిక



**చేవెళ్ల మే 05(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ లో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఎంపిటిసి బక్కారెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే గుండాల గ్రామం మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ దయాకర్ రెడ్డి గంగిడి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులు 100 మందితో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మల్కాపూర్ గుండెలకు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రచార హెూరు.. బిజెపి జోరు..



**అందోల్, మే05 (ప్రజాజ్యోతి):** బిజెపి పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ ఆద్వర్యంలో అందోల్ లో ఆదివారం ప్రచారం జోరుగా సాగింది. బిజెపి పార్టీ జహీరాబాద్ ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ ను గెలిపించాలని ఓటర్లను కోరుతూ అందోల్ లో ప్రచారం చేసారు. ప్రదాని మోడీ నేత్రృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని, దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడాలంటే ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని కోరుతూ మోడీ ప్రభుత్వం అందించిన అభివృద్ధి ఫలాలను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేసారు.

# మల్కాజ్గిరి ఎంపీ స్థానం కాంగ్రెస్ సొంతం కాబోతుంది అనే గాలులు బలంగా వీస్తున్నాయి

- సిఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పై ప్రత్యేక దృష్టి
- గెలుపే లక్ష్యంగా ముందడుగు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ హవా జోరుగా కొనసాగుతోంది. ఒకవైపు పార్లమెంటు ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో భారీగా ఢిల్లీ నేతలు క్యూ కడుతున్న మల్కాజ్గిరి ఎంపీ స్థానం కాంగ్రెస్ సొంతం కాబోతుంది అనే గాలులు బలంగా వీస్తున్నాయి... తాజాగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రచార హెూరు ధాటికి తట్టుకోలేక బిజెపి పార్టీ అంగుహార్ బాటలతో కొంతమంది నాయకుల అత్యుత్సాహమే స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే బి ఆర్ ఎస్ పార్టీ ఇప్పటికే శాసనసభ ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్ట పోయినట్టుగా మారడంతో మల్కాజిగిరిలో బిఆర్ఎస్ పార్టీ నత్తనడకనగా ప్రచారం కొనసాగిస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనేది స్పష్టంగా అర్థమవుతుంది. ఇక బిజెపి పార్టీ మతతత్వ పార్టీగా గుర్తింపు పొందుకుంటుందని ఆయా వర్గాల్లో ముఖ్యంగా మైనారిటీ బడుగు బలహీన వర్గాల్లో బిజెపి పార్టీ అంతగా బలంగా లేదనేది మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రజల మనసుల్లోని మాట. ఇక ముఖ్యంగా ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ విజయవకాశాలు దక్కే అవకాశం కనిపిస్తోంది... ఎందుకంటే గతంలో ఇక్కడ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచిన స్థానం ఇదే కాబట్టి కచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టి ఇక్కడ ఎక్కువగా పడే ప్రభావం ఉందన్న గాలులు బలంగా వీస్తున్నాయి... దీనికి ముఖ్య కారణం ఈమధ్య సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను బిజెపి పార్టీ వక్రీకరిస్తూ ఢిల్లీలో కేసులు పెట్టిన సంగతిని బలంగా తిప్పి కొట్టారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక బిజెపి పార్టీలోని ఢిల్లీ పెద్దలు ఏకంగా తెలంగాణ మీద దాడి చేసే విధంగా ప్రచార హెూరును కొనసాగిస్తున్నప్పటికీ బీజేపీ నామమాత్రంగానే ఇక్కడ ఓట్లు పడే అవకాశాలు ఉన్నాయని ఓటర్ల అభిప్రాయం బహిర్గతంగానే తెలుస్తోంది రాజకీయ విశ్లేషకుల మాట.రాష్ట్రం సాధించినప్పటి నుంచి బిజెపి పార్టీ సెంట్రల్ లో అధికారం దక్కించుకొని ఇటు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం దక్కించుకొని చాలా వరకు బడుగు బలహీన వర్గాలపై పన్నుల భారం అధిక ధరలు మోపి పబ్బం గడుపుతున్నాయనే ఆరోపణలు మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో బహిరంగ రహస్యంగానే వినిపిస్తున్నాయి. బిజెపి పార్టీ జైశ్రీరామ్, వందేమాతరం భారత్, మాతాకీ జై అనే నినాదాలతోనే ఓట్లు దండుకుని రీతిలో రామ మందిరాన్ని చూపిస్తూ మతం మాటున ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ లౌకిక వాదాన్ని తుంగలు తొక్కి ప్రవర్తించే లాగున బిజెపి ప్రచార హెూరు కేవలం మతవిద్వేశాలను రెచ్చగొట్టే విధంగా నడుస్తుందనేది మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్న చదువుకున్న ఓటర్ల అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ మల్కాజ్గిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని కాంగ్రెస్ అభిమానులు కుండ బద్దలు కొట్టినట్లు చెప్తున్నారు... ఈ నేపథ్యంలో బీ ఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల దాడి కూడా ఎక్కువగా పెరుగుతుంది.. కేవలం పార్లమెంటు ఎన్నికలు అయిపోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయిపోతుందని అలాగే బిజెపి నుంచి కూడా ఆశవాహులు వచ్చే అవకాశాలు లేకపోలేదనే ఊహగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఇప్పటికే దాదాపు ఖాయమైంది అనేది బహిరంగ రహస్యమే....